RNI.No. TELTEL/2010/32434


TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 83 | శనివారం 25 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




ప్రధాన్ రాజీనామాపై

## పార్లమెంట్‌లో ప్రతిష్టంభన

నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ అంశంపై చర్చకు ముందుగా మంత్రి ప్రధాన్ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు.

2

ఉద్యోగ, ఉపాధికి దగ్గరగా

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలి

528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం

ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం

ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





క్యూర్ పరిధిలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మొదటి విడతలో 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు.

వార్త 2లో



2

'నీట్' సంస్కరణలపై సుప్రీం

## కీలక ఆదేశాలు.. కేంద్రానికి నోటీసులు!

రాజ్యసభ ముందుకు

## 'వందేమాతరం' బిల్లు



జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.

వార్త 2లో

రెండు డిమాండ్లపై కేంద్రం

## సానుకూలంగా ఉంది: సీజేపీ ప్రతినిధి



వార్త 2లో

కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి..

## విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి: కేటీఆర్..

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు.

వార్త 2లో



పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు

## మాట్లాడాలి: మహేష్ గౌడ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు.



2



2

## మరోసారి సీజేపీ నేతలతో చర్చిస్తాం: జేపీ నడ్డా

## కేంద్రం.. విద్యార్థులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: రాహుల్ గాంధీ

ఢిల్లీ:

విద్యార్థులకు మూడు డిమాండ్లు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను విద్యామంత్రి పదవి నుంచి తొలగించాలని, విద్యార్థులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించే వరకు చర్చలు చేపట్టేది లేదని రాహుల్ గాంధీ సూచించారు.



# ఉద్యోగ, ఉపాధికి దగ్గరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**

**ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం**

**ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం**

**ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

క్యూర్ పరిధిలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్) లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మొదటి విడతలో 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు. 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుందన్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం అవుతుందని, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. భూమి వ్యయాన్ని(ల్యాండ్ కాస్ట్) పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.




## ప్రధాన్ రాజీనామాపై పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ అంశంపై చర్చకు ముందుగా మంత్రి ప్రధాన్ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు.ఈ మేరకు శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. 'ప్రధాన్‌ను తొలగించాలి' అనే బ్యానర్లతో నినాదాలు చేశారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పేపర్ లీక్‌లపై చర్చ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగింది. మరోవైపు.. పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన శిక్షలు విధించేలా కొత్త బిల్లును తీసుకొస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది రూపుదిద్దిన తర్వాత ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామన్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. నీట్ అంశంపై సభలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు.మరోవైపు.. విద్యార్థులపై జులై 20న జరిగిన పోలీస్ చర్యలో పెల్లెట్ గన్స్ వినియోగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ అంశాన్నీ పార్లమెంట్‌లో లేవనెత్తనున్నట్లు పార్టీ రాజ్యసభ ఉపనేత సాగరికా ఘోష్ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో స్పీకర్.. లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు.

### రాజ్యసభలో వందేమాతరం బిల్లు..

వందేమాతరం గేయానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాజ్యసభలో 'వందేమాతరం బిల్లు'ను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించే వారికి జైలుశిక్ష సహా ఇతర శిక్షలు విధించేలా, అలాగే గేయాన్ని పూర్తిగా ఆలపించాల్సిందేననే నిబంధనలనూ ఇందులో పొందుపరిచారు. అయితే.. ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభలోనే ఆందోళనకు దిగారు. బిల్లు వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాజ్యసభ కార్యకలాపాలను సభాపతి సోమవారానికి వాయిదా వేశారు.

## 'నీట్' సంస్కరణలపై సుప్రీం కీలక ఆదేశాలు.. కేంద్రానికి నోటీసులు!

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చీజుజు-ఖ+ పేపర్ లీక్ వ్యవహారం తర్వాత చేపట్టిన సంస్కరణల పురోగతిపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. పరీక్షల నిర్వహణలో తాత్కాలిక సర్దుబాట్లు కాకుండా, శాశ్వత వ్యవస్థాగత సంస్కరణలు ఎలా అమలు చేస్తున్నారో వివరిస్తూ సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా)లను సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది.

### 10 కీలక రంగాలపై నివేదిక ఇవ్వాల్సిందే!

పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, భద్రత పెంచేందుకు చేపట్టిన చర్యలపై 10 ప్రధాన రంగాల వారీగా వివరాలు సమర్పించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. డిజిటల్ మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, పరిశోధన, పారదర్శకత, పరిపాలన, మానవ వనరులు వంటి అంశాలపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సూచించింది. పరీక్ష జరగడానికి ముందు (ౌతీవ-వఞఖఎ), పరీక్ష సమయంలో (ఱబతీఱఅస్త్ర వఞఖఎ), పరీక్ష పూర్తయిన తర్వాత (ూశీర్-వఞఖఎ) చేపట్టిన సంస్కరణలపై స్టేటస్ రిపోర్ట్ అందించాలని ఆదేశించింది.

### 'వైమానిక దళం రవాణా తాత్కాలిక పరిష్కారమే'

పరీక్షా పత్రాల సురక్షిత రవాణా కోసం భారత వైమానిక దళాన్ని (×ూఖీ) ఉపయోగించడంపై జస్టిస్ పి.ఎస్. నరసింహ వ్యాఖ్యానిస్తూ... ఇది ఒక తాత్కాలిక నివారణ చర్య మాత్రమే తప్ప, పరీక్షల భద్రతకు శాశ్వత పరిష్కారం కాదని స్పష్టం చేశారు. అలాగే, భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (జదీ) విధానం అమలు పురోగతి, అభ్యర్థుల సమాచారాన్ని కాపాడే డేటా రక్షణ చర్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. అభ్యర్థుల ధృవీకరణ కోసం 'డిజీయాత్ర' (ఱఅస్త్రఱ్ఖీతీఖ) వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించే ప్రతిపాదనలపై స్పష్టత ఇవ్వాలని కేంద్రానికి సూచించింది.

### గవర్నింగ్ బోర్డు వివరాలు కోరిన కోర్టు

పరీక్షల పర్యవేక్షణకు సంబంధించి ప్రతిపాదించిన గవర్నింగ్ బోర్డు, నిపుణుల కమిటీలు, స్టేక్‌హోల్డర్ నామినేషన్ల ఏర్పాటు ఎంతవరకు వచ్చిందో నివేదికలో తెలపాలని ఆదేశించింది. దీనిపై స్పందించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కోర్టు సూచించిన అన్ని అంశాలతో సమగ్రమైన తాజా అఫిడవిట్‌ను త్వరలోనే దాఖలు చేస్తామని హామీ ఇచ్చారు. దానికి ధర్మాసనం ఆమోదం తెలిపింది.

### ఏడాది పొడవునా పర్యవేక్షిస్తాం'

వంటి అత్యంత కీలకమైన జాతీయ పరీక్షల్లో సంస్కరణల అమలును కోర్టు నిరంతరం పర్యవేక్షిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరంగా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది. అయితే, విపక్షాలు మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛాహక్కుకు భంగం కలిగించేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయని చెబుతున్నాయి. ఈ బిల్లుపై అభ్యంతరం చెబుతూ సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ కేంద్రానికి లేఖ రాశారు. బిల్లును వెనక్కు తీసుకునే అంశాన్ని పరిశీలించాలని హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేశారు. జాతీయ గీతం, జాతీయ గేయం స్థాయిలకు సంబంధించి ప్రస్తుతమున్న రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా బిల్లు ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం పాత్ర మరువలేనిదని అన్నారు. అయితే, ఈ బిల్లుతో దేశభక్తి, వ్యక్తిగత స్వేచ్ఛ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు.బీజేపీ మాత్రం ఈ బిల్లును గట్టిగా సమర్థించింది. జాతీయ గేయమైన వందేమాతరంలో ఒకప్పుడు కొన్ని చరణాలను మాత్రమే ఆలపించేవారని, ఇప్పుడు పూర్తిస్థాయిలో పాడుతున్నారని బీజేపీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సేథ్ అన్నారు.

## రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉంది: సీజేపీ ప్రతినిధి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత తీసుకోవాలంటూ పట్టుబడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కొందరు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేందర్ సింగ్‌లతో సమావేశమయ్యారు. నీట్ సహా విద్యా వ్యవస్థలో కీలక అంశాలపై చర్చించారు. దాదాపు గంటన్నరపాటు ఈ చర్చలు జరిగాయి. తమ డిమాండ్లను సీజేపీ లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్ర మంత్రులు స్పందిస్తూ తమకు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో, రేపు మరోసారి భేటీ అయ్యేందుకు ఇరు వర్గాలు నిర్ణయించాయి.కేంద్రం మంత్రులతో సమావేశం అనంతరం సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. కేంద్రం ముందు 3 ప్రధాన డిమాండ్లు పెట్టామని సీజేపీ ప్రతినిధి సౌరభ్ దాస్ తెలిపారు. మూడింట్లో రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉందని అన్నారు. విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని తాము కోరినట్టు చెప్పారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సంబంధించి రేపటి వరకు కేంద్రం గడువు కోరిందని సౌరభ్ దాస్ చెప్పారు.

## పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలి: మహేష్ గౌడ్

హైదరాబాద్,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు.కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



## కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి.. విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి: కేటీఆర్..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మరోసారి సీజేపీ నేతలతో చర్చిస్తాం: జేపీ నడ్డా

న్యూఢిల్లీ,

కాక్రోచ్ జనతా పార్టీ నేతలతో భేటీ అనంతరం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. దాదాపు రెండు గంటల పాటు చర్చలు జరిగాయని తెలిపారు. సీజేపీ నేతలు తమ ముందు మూడు ముఖ్యమైన డిమాండ్లను ఉంచారని వెల్లడించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంపై రేపు(శనివారం) మధ్యాహ్నం మరోసారి వారితో చర్చలు జరుపుతామని అన్నారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టు..

శుక్రవారం మధ్యాహ్నం కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల మధ్య దాదాపు రెండు గంటలు చర్చలు జరిగాయి. నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి సంబంధించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని.. అలా కాకపోతే ఆయనను పదవి నుంచి తొలగించాలని సీజేపీ నేతలు పట్టుబట్టారు.చర్చల అనంతరం సీజేపీ నేత అశుతోష్ రంక మీడియాతో మాట్లాడుతూ.. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం ఓ రోజు సమయం అడిగింది. ప్రభుత్వం ఆయనను త్వరగా విధులనుంచి తొలగిస్తుందని అనుకుంటున్నాము. కేంద్రం మా రెండు డిమాండ్లకు ఒప్పుకుంది. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వడానికి, విద్యార్థులపై కేసులను విత్ డ్రా చేసుకోవడానికి ప్రభుత్వం అంగీకరించింది' అని తెలిపారు.

అన్వేషనేత్రం

# గాంధీ భవన్‌లో 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ప్రజా పాలనలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి బుధవారం గాంధీ భవన్‌లో నిర్వహించే 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ప్రజల నుంచి నేరుగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖి కమిటీ వాళ్ళు జగదీష్ గారు, గాల్ రెడ్డి గారు, సంతోష్ గారు, హైమావతి గారు, వంశీ పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేష్ అన్నను డాక్టర్ బరిగెల శివ ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పిస్తూ అందించిన గౌరవానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జాతి బాగు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న మీలాంటి నాయకుడికి ఈ గౌరవం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. అలాగే వీరేష్ అన్నతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# కె.సి.ఆర్ చెక్కిన శిల్పం కల్వకుంట్ల తారక రామారావు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

సింగరేణి హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసిన టి బి జి కె యస్ నాయకులు



**మణుగూరు జూలై 24 (అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ గొంతుకగా నిలిచి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ దళంలో తొమ్మిదిన్నర ఏళ్ల పాటు మంత్రి గా పని చేసి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని తన పనితీరుతో దేశానికి ఆదర్శంగా నిలిపిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50 వ జన్మదిన వేడుకలను మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. స్థానిక సింగరేణి వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, హక్కుల సాధన కోసం ఆయన స్వరం కార్మిక గొంతుకగా పని చేస్తుందని తెలిపారు. ఆయన ఆలోచనలు మరెన్నో విజయాలకు నాంది పలకాలని ఆయన నాయకత్వం భావి తరాలకు దిక్సూచిగా నిలవాలని వారంత ఆకాంక్షించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్,జంగం రాజ్ కుమార్, మస్తాన్, కమటం పరమేష్ కుమార్, సాంబార్ రాజ శేఖర్ పి కె నాగరాజు, అజ్మీరా అశోక్ కుమార్, కళ్యాన్ కుమార్,,రఘు,, ఇమ్రాన్, శ్రీహరి, ప్రవీణ్ కుమార్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# డీఏవీ స్కూల్ ప్రారంభోత్సవంలో వివాదం.. జర్నలిస్టులకు అవమానం

కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులను బయటకు పంపిన టీఎస్జెన్కో అధికారి

జిల్లా అదనపు కలెక్టర్‌ను సైతం గుర్తించకుండా అడ్డుకున్న ఘటనపై విమర్శలు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల డిమాండ్



**మణుగూరు, జూలై 24: (అన్వేషనేత్రం)**

:మణుగూరులోని బీటీపీఎస్ డీఏవీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం చోటుచేసుకున్న పరిణామాలు వివాదానికి దారితీశాయి. కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులను టీఎస్జెన్కో సివిల్ అధికారి అజయ్ దురుసుగా బయటకు వెళ్లాలని ఆదేశించినట్లు జర్నలిస్టులు ఆరోపించారు. అదే సమయంలో కార్యక్రమానికి హాజరైన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో పాటు అధికారులు కూడా తొలుత గుర్తించకుండా బయటే నిలిపివేసినట్లు సమాచారం. అనంతరం వారు జిల్లా అధికారులు అని తెలుసుకున్న తర్వాత మాత్రమే లోపలికి అనుమతించారు. ఈ ఘటనతో మీడియా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటీపీఎస్ అధికారులు నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు మీడియాకు ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులతో అనుచితంగా వ్యవహరించడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై టీఎస్జెన్కో ఉన్నతాధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మీడియాకు తగిన గౌరవం కల్పించడంతో పాటు పారదర్శకత పాటించాలని వారు కోరారు.

# దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా మరింత బలోపేతం కావాలి

మణుగూరు ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శన.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**మణుగూరు, జూలై 24(అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకే ఓసీ -2 ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్ ని సందర్శించారు. గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. గనిలో జరుగుతున్న తవ్వకాల ప్రక్రియ, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముకలాంటి సంస్థ అని భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వల పెంపు, ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపునకు సంబంధించి నిర్వహించే వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకునేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. పోటీ ప్రపంచంలో సింగరేణి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా మరింత బలోపేతం కావాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో సంస్థ వ్యాప్తంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అదేవిధంగా, సంస్థ భవిష్యత్ ఉత్పత్తి అవసరాలు, దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, రాష్ట్ర విద్యుత్ రంగ అవసరాలను తీర్చడంలో, పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వడంలో, వేలాది మంది కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, ఉద్యోగుల సంక్షేమం, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు వంటి అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. సింగరేణి భవిష్యత్ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతుందని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ ఱ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ ఱ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ ఱ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, సింగరేణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడుకుందాం.. మణుగూరును రక్షించుకుందాం:ఏఐటీయుసి

సింగరేణి బొగ్గు గనులను ఇతర సంస్థలకు అప్పగిస్తే తీవ్ర ఉద్యమం తప్పదని హెచ్చరిక

సింగరేణిపై కుట్రలను తిప్పి కొడతాం

ఏఐటీయూసీ, వై. రాంగోపాల్

మణుగూరు, జూలై 24: (అన్వేషణేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి సంస్థను పరిరక్షిస్తూ మణుగూరు ప్రజల భవిష్యత్తును కాపాడుకోవాలని ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. మణుగూరు పీకే ఓసీ--2 డిప్‌సైడ్ కోల్‌బ్లాక్‌ను వెంటనే సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకుడు వై. రాంగోపాల్ మాట్లాడుతూ, సింగరేణిని విస్మరించి కోల్‌బ్లాక్‌ను జెన్‌కోకు కట్టబెట్టే ప్రయత్నాలు మణుగూరు ప్రజల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని అన్నారు. ఇలాంటి నిర్ణయాలను ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే ప్రజలు, కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఇటీవల మంత్రి మణుగూరు పర్యటనకు వచ్చినప్పటికీ కార్మికులను కలిసే అవకాశం కల్పించకుండా యాజమాన్యం వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. కార్మికుల సమస్యలను



పట్టించుకోకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, యాజమాన్యం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మణుగూరు ఉనికిని, వేలాది కార్మిక కుటుంబాల భవిష్యత్తును కాపాడేందుకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఐక్య పోరాటానికి సిద్ధంగా ఉన్నామని నాయకులు స్పష్టం చేశారు. సింగరేణి బొగ్గు గనులను ఇతర సంస్థలకు అప్పగించే ఏ నిర్ణయాన్నైనా ప్రజలు, కార్మికులు కలిసి అడ్డుకుంటారని హెచ్చరించారు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పత్తాలేని పి.ఆర్.సి.



విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు –ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయితే ఉద్యోగుల ఆదాయం మాత్రం అదే వేగంతో పెరగడం లేదు. వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.ల మొత్తం కలిపితే పి.ఆర్.సి. ఫిట్‌మెంట్లో 50శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. పి.ఆర్.సి. అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ప్రకటనలు వస్తున్నాయి.. కానీ పి.ఆర్.సి. మాత్రం కనిపించడం లేదు. 'నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మనసులో వినిపిస్తున్న నిశ్శబ్ద ఆవేదన ఇదే. ఒకప్పుడు ప్రతి వేతన సవరణ ఉద్యోగుల జీవితంలో కొత్త ఆశలను నింపేది. కానీ ఇప్పుడు పి.ఆర్.సి. అనే మాట ఆశ కంటే అనిశ్చితికే ప్రతీకగా మారుతోంది. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే ఉద్యోగులే ప్రధాన బలం. 'పల్లె పాఠశాల నుంచి రాష్ట్ర సచివాలయం వరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ల కార్యాలయం వరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేది ఉద్యోగులే. 'ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి. అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పి.ఆర్.సి. నిరవధికంగా ఆలస్యం కావడం సహజంగానే ఆందోళనకు దారితీస్తోంది. గత కొన్నేళ్లుగా జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. మరి ముఖ్యంగా ఇరాన్ అమెరికా యుద్ధం పరిణామాల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చి వేతన జీవితలపై కరాళ నృత్యం చేస్తున్నాయి. విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు –ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.ల మొత్తం కలిపితే పి.ఆర్.సి. ఫిట్‌మెంట్లో 50శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. పి.ఆర్.సి. అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ఉద్యోగుల కొనుగోలు శక్తిని కాపాడటం, ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించడం, సేవా ఉత్సాహాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశం. కాబట్టి దీన్ని ఆలస్యం చేయడం అనేది వేలాది కుటుంబాల ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసే అంశం. ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాయి. వినతిపత్రాలు సమర్పించాయి. చర్చలు జరిపాయి. అయినప్పటికీ స్పష్టమైన కాలపట్టిక లేకపోవడం ఉద్యోగుల్లో అసంతృప్తిని పెంచుతోంది. అనిశ్చితి ఎప్పుడూ అసంతృప్తికి దారి తీస్తుంది. అసంతృప్తి పని సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కూడా తనవైపు ఆర్థిక పరిమితులు, సంక్షేమ పథకాల భారం, ఆదాయ –వ్యయ సమతుల్యత వంటి సవాళ్లను ఎదుర్కొంటుందనేది వాస్తవం. కానీ ఆర్థిక క్రమశిక్షణ పేరుతో ఉద్యోగుల న్యాయమైన ఆశలను నిరవధికంగా వాయిదా వేయడం సరైన పరిష్కారం కాదు. పరిపాలనలో ఉద్యోగులు భాగస్వాములు; వారిని భాగస్వాములుగానే చూడాలి. ప్రభుత్వం –ఉద్యోగుల సంబంధం విశ్వాసంపై నిలబడాలి. ఆ విశ్వాసాన్ని బలపరచేది పారదర్శకత. పి.ఆర్.సి.పై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ, కాలపట్టిక, అమలు విధానాన్ని ప్రకటిస్తే ఉద్యోగుల్లో ఉన్న అనిశ్చితి తొలగుతుంది. నిర్ణయం ఆలస్యం కావడం కంటే, స్పష్టత లేకపోవడమే ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ఎన్నికల మేనిఫెస్టోలో తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలలోనే పి.ఆర్.సి.ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలు దగ్గరపడుతున్నా కేవలం కమిషన్ వేసి ఎంతో ఆర్భాటంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సలహాలు, సూచనలు లిఖితపూర్వకంగా తీసుకొని కనీసం కమిషన్ రికమండేషన్స్ కూడా బహిర్గతం చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల్లో అనుమానాలకు తావిస్తుంది. ఈ విధంగా ప్రభుత్వాలు పి.ఆర్.సిలు ఆలస్యం చేయడం వల్ల సుమారుగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ ఉద్యోగ జీవితంలో రెండు పి.ఆర్.సిలను కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగి గౌరవం కాపాడబడితేనే ప్రభుత్వ పరిపాలనమరింత బలపడుతుంది. ఉద్యోగి సంతృప్తిగా ఉంటేనే ప్రజా సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయి. చివరగా, ఉద్యోగులు కోరేది అసాధారణమైన వరం కాదు. సమయానికి రావాల్సిన వేతన సవరణ, స్పష్టమైన నిర్ణయం, నమ్మకాన్ని పెంచే చర్యలు మాత్రమే. ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు పరస్పర చర్చల ద్వారా త్వరితగతిన పరిష్కారానికి చేరుకోవాలని ప్రతి ఉద్యోగి, ప్రతి కుటుంబం ఆశిస్తోంది. 'ప్రస్తుతం ఎలినోన్ వాతావరణ పరిస్థితి ద్వారా ఏ విధంగా వేడి ఉక్కపోతతో సతమతం చేస్తుందో అదే విధంగా పి.ఆర్.సి. కూడా ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలలో తీవ్ర నిరాశ వేడిని రగులుస్తుంది. ఉద్యమాల ద్వారా తెలంగాణ సాధించుకున్న ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం వారికి కావలసిన పి.ఆర్.సి.ని కూడా ఉద్యమాలు నిర్మించి సాధించుకునే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నట్టు సూచనలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. పి.ఆర్.సి. ఫైళ్లలో కాకుండా ఉద్యోగుల జీవితాల్లో నగదు జీతం రూపకంగా కనిపించిన రోజే వారి నిరీక్షణకు నిజమైన ఫలాలు లభిస్తాయి.

## మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

## రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..


ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఓ స్వరూప్ కుమార్ సాహో పేర్కొన్నారు.



# దళిత నియోజకవర్గాల పై మీ పెత్తనం చెల్లదు... ఖబర్దార్!

## హక్కుల పరిరక్షణకు కార్మిక సంఘాలు కీలక పాత్ర











**హైదరాబాద్**

=జ తెలంగాణ మజ్దూర్ యూనియన్ కొత్తగా నిర్మించిన కేంద్ర కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్మికుల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**తుంగతుర్తి నియోజకవర్గం:-**




యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో మాజీ ఎంపీటీసీ శ్రీ ఎలుగు యాదయ్య-శ్రీమతి పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో,ఈరోజు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..ఈ సందర్భంగా సందీప్ చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే మనోబలం కలగాలని ఆకాంక్షిస్తూ,కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు భరోసా కల్పించారు..



### మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే మందుల సామెల్ ఘాటు

### తుంగతుర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు

### ముందు నీ మునుగోడు మురికిని చూసుకో

### నా హక్కులను హరిస్తే అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా

### నా దప్పు మోగుద్ది.. నా చిర్ర మోగుద్ది.. నా పని కత్తులు లేస్తాయి ఖబర్దార్

### ఎస్టిలకు యాదవులకు మంత్రి పదవులు ఇవ్వాలి

### బడుగు వర్గాలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక

### టీపీసీసీ నియమించిన మండల అధ్యక్షులే కొనసాగుతారు

**తుంగతుర్తి,(తిరుమలగిరీ), జూలై 24,(ప్రజా జ్యోతి):**





దళిత నియోజకవర్గం మీ పెత్తనం ఖబర్దార్ అని కోమటిరెడ్డి బ్రదర్స్ పై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే సామెల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయాలపై వ్యాఖ్యానించే నైతిక హక్కు వారికి లేదని స్పష్టం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం గురించి గాంధీభవన్‌లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మండిపడ్డారు. "మునుగోడు ఎమ్మెల్యేకు నా నియోజకవర్గంతో ఏం సంబంధం ఉంది? ముందు నీ మునుగోడు సమస్యలు, నీ .. మునుగోడు మురికిని చూసుకో. బీజేపీ నుంచి వచ్చిన నీతో పాటు వచ్చిన నాయకులకే మండల పార్టీ అధ్యక్ష పదవులు ఇప్పించలేకపోయావన్నారు.కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు" అంటూ ఘాటుగా స్పందించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన నియోజకవర్గంలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని ఆరోపించిన ఎమ్మెల్యే సామేలు, దీనిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాననీ హెచ్చరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై ఎన్నిసార్లు విన్నవించినా మంత్రి పట్టించుకోలేదని విమర్శించారు. అలాంటి వ్యక్తికి తన నియోజకవర్గంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దళిత నియోజకవర్గాలపై పెత్తనం చెలాయించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరిస్తూ, "మా మాదిగ నియోజకవర్గాల జోలికి వస్తే సహించనన్నారు. రాజ్యాంగం ప్రకారం నాకు టికెట్ వచ్చింది. నేను ఎవరి దయాదాక్షిణ్యాలపై రాజకీయాల్లోకి రాలేదు" అని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని, ఇక్కడ శ్రమజీవులే ఉంటారని పేర్కొంటూ, "నేను భయపడేది తుంగతుర్తి ప్రజలకు, ఓటర్లకు మాత్రమే. నాకు ఎవరిముందూ చేతులు చాచే అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు. నకిరేకల్‌లో వేముల వీరేశానికి 67 వేల మెజార్టీ ఇచ్చిన ప్రజలు, తనకు తుంగతుర్తిలో 50 వేల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీని బడుగు, బలహీన వర్గాల ప్రజలే నిలబెడుతున్నారని ఎమ్మెల్యే సామేలు అన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు పార్టీని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అయితే వారి ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులే కొనసాగుతారని స్పష్టం చేశారు. వారి నియామకాలపై ఎవరూ అనవసర జోక్యం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే సామేలు, ప్రస్తుతం ఉన్న రెండు మంత్రి పదవుల్లో ఒకటి ఎస్టీ వర్గానికి, మరొకటి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తన హక్కులను హరించే ప్రయత్నాలు కొనసాగితే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు హెచ్చరించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 32 కోట్లతో బిక్కేరు వాగు పై ఆరు చెక్ డ్యాంలను పూర్తిచేస్తే నేడు సుమారు 12 వేల ఎకరాల సాగు భూమి సస్యశ్యామలం అయ్యిందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 170 కోట్లతో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. 30 గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ బిల్డింగులను నిర్మించినట్లు తెలిపారు. సుమారు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, తిరుమలగిరి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ, 16 కోట్లతో తుంగతుర్తి మెయిన్ రోడ్డు మంజూరు చేయించినట్లు తెలిపారు. తిమ్మాపురం నుండి వెంకేపల్లి గ్రామం వరకు 18 కోట్లతో డబల్ రోడ్లు వేయించినట్లు తెలిపారు. అదేవిధంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భుదాని గాని కాలువ ను మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సుంకరీ జనార్ధన్ తో పాటు 8 మండలాల అధ్యక్షులు, పిఎసిహెచ్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీత గౌరవనీయులైన నల్గొండ జిల్లా ఐ×జూా దాసురు నాయక్ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా విషయం.... నల్గొండ జిల్లాలో ఆఫ్లియేషన్ లేని కాలేజీలపై చర్యలు తీసుకొనుట గురించి క ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ
తెలంగాణలో నల్గొండ అతిపెద్ద జిల్లా కావున నల్గొండ జిల్లాలో అప్లికేషన్ కాలే పర్మిషన్ లేకుండా కళాశాలలు నడుపుతూ ఒకే పర్మిషన్ తీసుకొని మూడు నాలుగు బిల్డింగ్స్ లో కాలేజీలు నడుపుతున్నారు ఫైర్ సేఫ్టీ లేని కళాశాలలపై మౌలిక వసతులు కళాశాలలపై చర్యలు తీసుకొని హాస్టల్ పర్మిషన్ లేకున్నా వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులను ముఖ్యముక్కి హాస్టల్లో ఉంచడం జరుగుతుంది కావున కళాశాలలో స్పార్క్ బ్యాచ్ పేరిట వేల రూపాయల బుక్స్ పేరు మీద డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది కావున ఇలాంటి కళాశాలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి బండారి శంకర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాతంగి శ్రీకాంత్ రాష్ట్ర కోఆర్డినేటర్లు కామల్ల నరేష్ బాకీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు .....




## పెళ్లిరోజు శుభాకాంక్షలు

దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే "శ్రీ నేనావత్ బాలు నాయక్ జ్యోతి ప్రసన్న గార్ల" దంపతులకు
హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు..
మీ దాంపత్య జీవితం ప్రేమ, ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులతో నిండి,మీరిద్దరూ నూరేళ్లు ఆనందంగా కలిసి జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము..






# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ




.10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్క నిందితుడికీ శిక్ష లేదు.
.నీట్ బాధ్యుడిగా ధర్మేంద్ర ప్రధాన్ ను తొలగించాలి.
.విద్యార్థులపై లాఠీచార్జ్ కాదు.. వారికి న్యాయం చేయాలి.
.యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



నూతనంగా తెలంగాణ రాష్ట్ర వీ౹హూ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన రామాంజి సైదులు మాదిగ గారికి నల్లగొండ జిల్లా పక్షాన శుభాకాంక్షలు



రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన కేదేసి మోహన్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు




ఈరోజు హైదరాబాద్ హబ్సిగూడలోని సుబ్రభాత్ హోటల్లో వీ౹హూరాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడినటువంటి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాదిగ జాతిని ఉద్దేశించి జాతి ఐక్యతకు జాతి ఎదుగుదలకు కొన్ని సూచనలు చేసిన ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ గారు

## రాష్ట్ర కార్యవర్గ సమ్మేళనం



నకిరేకల్ శాసనసభ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్న గారు వీ౹హూ రాష్ట్ర కార్యవర్గ సమ్మేళనానికి విచ్చేయగా, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మేడి పాపన్న గారు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.
ఈ సందర్భంగా మా ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన వేముల వీరేశం అన్న గారికి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వేముల వీరేశం అన్న గారు మాట్లాడుతూ, అంబేద్కర్ అభయహస్తం పథకం గురించి తాను, మేడి పాపన్న గారు తరచూ ముఖ్యమంత్రి గారితో చర్చిస్తున్నామని తెలిపారు. అలాగే రాజ వర్గీకరణ సాధన కోసం మేడి పాపన్న గారు చేసిన పోరాటం, కృషి ఆదర్శనీయమని కొనియాడారు. మాదిగల ఐక్యత కోసం పాపన్న గారు నిరంతరం శ్రమిస్తున్నారని, రాష్ట్రంలోని ఏ మారుమూల గ్రామంలో ఉన్నా ప్రజలు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ప్రశంసించారు.
సమాన హక్కుల సాధనే మా లక్ష్యం -- సామాజిక న్యాయమే మా పోరాటం!
జై భీమ్ జై వీ౹హూ
జై వీరు మేడి పాపన్న గారి నాయకత్వం వర్ధిల్లాలి







నకిరేకల్ పట్టణానికి చెందిన చిట్టిప్రోలు రామనర్సమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వి ప్ నకిరేకల్ శాసనసభ్యులు గౌరవ శ్రీ వేముల వీరేశం గారికి మంత్రి హోదా ఇచ్చి గౌరవించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు మరియు గౌరవ శ్రీ వేముల వీరేశం గారికి శుభాకాంక్షలు
వనమా వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు

## కీలక అంశాలపై సమావేశం







**హైదరాబాద్**


ఎంఆర్పీఎస్ (వీ౹హూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ అమలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వీ౹హూ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






**హైదరాబాద్ జూలై 24**

ఆంత్రోపలాజికల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ కైండ్ (ఆూఖీఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ అప్లైడ్ ఆంత్రోపాలజీ కాంగ్రెస్ (ఔూజజ--2026) కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. సమాజ అభివృద్ధిపై చర్చలు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు పాల్గొని సమాజ అభివృద్ధి, మానవ శాస్త్ర పరిశోధనల ప్రాముఖ్యత, సమకాలీన సామాజిక అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే గారు నిర్వాహకులను అభినందిస్తూ, సమాజ శ్రేయస్సుకు దోహదపడే ఇటువంటి అంతర్జాతీయ సదస్సులు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. మానవ శాస్త్ర పరిశోధనలు సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వం కూడా ఈ రంగానికి అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు.







అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట






## మెట్లైఫ్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్పెయిన్ 1-0 తేడాతో అర్జెంటీనాను ఓడించి ప్రపంచ విజేతగా అవతరించింది.

నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో సాధించిన టైటిల్‌ను నిలబెట్టుకోవాలన్న అర్జెంటీనా ఆశలు ఫైనల్లోనే ఆగిపోయాయి. మరోవైపు యువ ఆటగాళ్లతో బలంగా కనిపించిన స్పెయిన్ చరిత్రలో రెండోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో స్పెయిన్‌కు ప్రపంచ ఫుట్‌బాల్‌లో అత్యున్నత గౌరవంతో పాటు భారీ ఆర్థిక లాభం కూడా దక్కింది. ఫిఫా ప్రకటించిన రికార్డు స్థాయి ప్రైజ్ ఫండ్‌లో విజేతగా నిలిచిన స్పెయిన్‌కు 50 మిలియన్ అమెరికన్ డాలర్లు లభించనున్నాయి. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.430 కోట్లకు సమానం. పురుషుల ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో విజేతకు లభించిన అత్యధిక ప్రైజ్ మనీ ఇదే కావడం విశేషం. ఫైనల్లో ఓడిపోయినా అర్జెంటీనా ఖాళీ చేతులతో వెళ్లలేదు. రన్నరప్‌గా నిలిచిన ఆ జట్టుకు 33 మిలియన్ డాలర్లు దక్కనున్నాయి. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.284 కోట్లకు సమానం. 2022 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన ఫ్రాన్స్ పొందిన మొత్తంతో పోలిస్తే ఇది మరింత ఎక్కువ. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్‌పై ఇంగ్లండ్ విజయం సాధించింది. దీంతో ఇంగ్లండ్‌కు 29 మిలియన్ డాలర్లు (సుమారు రూ.249 కోట్లు), నాలుగో స్థానంలో నిలిచిన ఫ్రాన్స్‌కు 27 మిలియన్ డాలర్లు (సుమారు రూ.232 కోట్లు) ప్రైజ్ మనీ లభించనుంది.ఫిఫా అధ్యక్షుడు జియానీ ఇన్ఫాంటినో నేతృత్వంలోని ఫిఫా కౌన్సిల్ 2025 డిసెంబరులో ప్రకటించిన వివరాల ప్రకారం, 2026 ప్రపంచకప్ కోసం మొత్తం 655 మిలియన్ డాలర్ల ప్రైజ్ ఫండ్‌ను కేటాయించింది. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.5,630 కోట్లకు సమానం. 2022 ప్రపంచకప్‌తో పోలిస్తే ఇది దాదాపు 50 శాతం అధికం. అంతేకాకుండా టోర్నమెంట్‌కు అర్హత సాధించిన ప్రతి జట్టుకు సిద్ధత ఖర్చుల కోసం అదనంగా 1.5 మిలియన్ డాలర్లు కూడా అందజేశారు. అంటే సుమారు రూ.13 కోట్లకు పైగా ప్రతి జట్టుకు ముందుగానే లభించింది. టోర్నమెంట్‌లో వ్యక్తిగత అవార్డుల విభాగంలో ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపే మెరిశాడు. మొత్తం 10 గోల్స్ చేసి గోల్డెన్ బూట్ అవార్డును సొంతం చేసుకున్నాడు. అతడు నాలుగు అసిస్ట్‌లు కూడా నమోదు చేశాడు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఎనిమిది గోల్స్, నాలుగు అసిస్ట్‌లతో రెండో స్థానంలో నిలిచాడు. ఈ ప్రపంచకప్‌తో ఎంబాపే తన కెరీర్ వరల్డ్‌కప్ గోల్స్ సంఖ్యను 22కు పెంచుకున్నాడు. దీంతో 21 వరల్డ్‌కప్ గోల్స్‌తో ఉన్న మెస్సి రికార్డును అధిగమించిన ఆటగాడిగా నిలిచాడు.ప్రపంచకప్ విజేత స్పెయిన్ జట్టును ముందుండి నడిపించిన కెప్టెన్ రోడ్రీకి గోల్డెన్ బాల్ అవార్డు దక్కింది.

## కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై విమర్శలు


లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై భారత మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో 388 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1–2తో కోల్పోయింది. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆయన.. రాహుల్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చడంపై ప్రశ్నలు లేవనెత్తారు. “అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఎవరైనా కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో పంపుతారా? క్లిష్టమైన పరిస్థితుల్లో లక్ష్య ఛేదనలో అతడు జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు కదా. రాహుల్ నంబర్ 6 లేదా 7 స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడా? ఇది చాలా అన్యాయం. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా ఏదో ఆందోళనలో ఉన్నట్లుగా అనిపించింది” అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీల విషయంలో ఎలాగైతే తప్పులు చేశారో ఇప్పుడు కేఎల్ రాహుల్ విషయంలోనూ అలాగే చేస్తున్నారు. ఒకవేళ లార్డ్స్ వన్డేలో కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే 2023 ప్రపంచకప్ మాదిరిగా విరాట్ కోహ్లీకి తోడుగా నిలిచేవాడు. రాహుల్ వేగంగా పరుగులు రాబడతాడు.

## తిరిగి జట్టులోకి వచ్చిన కమిన్స్, హేజిల్‌వుడ్, లైయాన్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా.. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. వచ్చే నెలలో జరగనున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకున్న జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయాన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ 2025–27లో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో ఆ జట్టు సీనియర్లు పునరాగమనం చేయనున్నారు. గాయాల కారణంగా సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లైయాన్ బంగ్లా సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రస్తుతానికి 13 మందితో స్క్వాడ్‌ను ఎంపిక చేశామని, అవసరాన్ని బట్టి మార్పులు చేస్తామని, అందుకోసం తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## రంభ ఊర్వశి మేనక నుంచి సాంగ్ విడుదల

అల్లరి నరేశ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రంభ ఊర్వశీ మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో సురభి కథానాయికగా కనిపించనున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాలోని 'నా కంటి మీద కునుకే'అంటూ సాగే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రవికుమార్ లిరిక్స్ అందించిన ఈ పాటను ధనుంజయ్ ఆలపించారు.

## ఇంటర్‌లోనే లవ్‌లో పడ్డ రాజమౌళి

స్టార్ డైరెక్టర్‌గా ఉన్నత శిఖరాలకి ఎదిగిన రాజమౌళి కూడా ఒకప్పుడు సాధారణ విద్యార్థే. అయితే ఆయన గతంలో చెప్పిన తన తొలి ప్రేమ జ్ఞాపకాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఒక పాత ఇంటర్వ్యూలో రాజమౌళి తన ఇంటర్ రోజుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో తన క్లాస్‌లో ఉన్న ఓ అమ్మాయిని ఎంతో ఇష్టపడినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆమెపై ఉన్న అభిమానాన్ని లేదా ప్రేమను నేరుగా చెప్పే ధైర్యం మాత్రం తనకు ఎప్పుడూ రాలేదని చెప్పారు.తనకు ఆ అమ్మాయి అంటే ఇష్టమని క్లాస్‌లోని దాదాపు అందరికీ తెలుసని, స్నేహితులు కూడా ఆ విషయంపై తనను ఆటపట్టించేవారని గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ ఏడాది మొత్తం గడిచిపోయే వరకు ఆమెతో మాట్లాడే అవకాశం రాలేదని తెలిపారు.చివరికి విద్యా సంవత్సరం ముగిసే సమయానికి ఒక్కసారి ధైర్యం చేసి ఆమెతో మాట్లాడానని చెప్పారు. తన ముందు కూర్చున్న ఆ అమ్మాయిని పేరు పెట్టి పిలుస్తూ 'ట్యూషన్ ఫీజు కట్టావా?' అని మాత్రమే అడిగానని తెలిపారు. ఆమె ఒక్కసారిగా వెనక్కి తిరిగి తన వైపు చూసిన ఆ క్షణం ఇప్పటికీ తన మదిలో నిలిచిపోయిందని, ఆ ఒక్క చూపు కోసం చాలా రోజులుగా ఎదురుచూశానని రాజమౌళి భావోద్వేగంగా చెప్పుకొచ్చారు.ఆ సంఘటన జరిగినప్పుడు రాజమౌళి ఏలూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలుస్తోంది. అనంతరం కొంతకాలం చదువుకు విరామం ఇచ్చిన ఆయన, తర్వాత ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేశారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సినీ పరిశ్రమలో స్థిరపడిన తర్వాత తమ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కుటుంబానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ రమను ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రమ ఆయన వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వృత్తిపరమైన ప్రయాణంలోనూ ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్నారు.





## స్పిరిట్ 40శాతం షూటింగ్ పూర్తి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434